“ప్రజలు ఒక దౌర్జన్యపరుడిని (లేక అణచివేతదారుని) చూసి కూడా, అతడిని అడ్డుకోకపోతే , అల్లాహ్ తన తరఫునుండి వారందరికీ శిక్ష విధిస్తాడు .”

అబూబక్ర్ అస్ 'సిద్దీఖ్ రజియల్లాహు అన్హు ఇలా పలికినారు : “ఓ ప్రజలారా ! నిశ్చయంగా మీరు ఈ ఆయతును పఠిస్తారు: {يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنْفُسَكُمْ لاَ يَضُرُّكُمْ مَنْ ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ}, [ఓ విశ్వాసులారా ! మీరు మీ గురించి జాగ్రత్త పడండి . మీరు గనుక సన్మార్గంలో నడుస్తున్నట్లయితే , దారి తప్పిన వారు మీకు ఎలాంటి నష్టం కలిగించలేరు .....] (సూరహ్ అల్ మాఇదహ్ 5:105) మరియు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండగా విన్నాను : “ప్రజలు ఒక దౌర్జన్యపరుడిని (లేక అణచివేతదారుని) చూసి కూడా, అతడిని అడ్డుకోకపోతే , అల్లాహ్ తన తరఫునుండి వారందరికీ శిక్ష విధిస్తాడు .”

[ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ , అన్నసాయీ కుబరా, ఇబ్నెమాజహ్ మరియు అహ్మద్ నమోదు చేసినారు :]

అబూబక్ర్ అస్ 'సిద్దీఖ్ రజియల్లాహు అన్హు ఇలా తెలియజేస్తున్నారు : ప్రజలు ఖుర్ 'ఆన్ యొక్క ఈ ఆయతును పఠిస్తారు: {يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا عَلَيْكُمْ أَنْفُسَكُمْ لاَ يَضُرُّكُمْ مَنْ ضَلَّ إِذَا اهْتَدَيْتُمْ} [المائدة: 105]. [ఓ విశ్వాసులారా ! మీరు మీ గురించి జాగ్రత్త పడండి. మీరు గనుక సన్మార్గంలో నడుస్తున్నట్లయితే , దారి తప్పిన వారు మీకు ఎలాంటి నష్టం కలిగించలేరు .....] (సూరహ్ అల్ మాఇదహ్ 5:105) ఆ ఆయతును పఠించడం ద్వారా వారు – తమ గురించి తాము జాగ్రత్తపడితే చాలునని (అంటే తాము సంస్కారవంతంగా ఉంటే చాలునని); తాము సరియైన మార్గములో నడిస్తే చాలునని , ఆ తర్వాత మార్గభ్రష్టుడైన వాని మార్గభ్రష్టత్వము వల్ల తమకు నష్టం గానీ , కీడుగానీ జరుగదని; మంచి చేయమని ఆజ్ఞాపించవలసిన అవసరం, చెడును నిషేధించవలసిన అవసరం తమకు లేదని అర్థం చేసుకుంటారు . కనుక అబూబక్ర్ అస్ 'సిద్దీఖ్ రజియల్లాహు అన్హు దాని అర్థము అది కాదు అని, తాను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అంటూ ఉండగా విన్నాను అని వారికి తెలియజేస్తున్నారు : ప్రజలు అణచివేతదారుడిని చూసి కూడా అతడిని అణచివేతకు, దౌర్జన్యానికి పాల్బడుట నుండి నిరోధించే శక్తి , సామర్థ్యము ఉండి కూడా అతడిని నిరోధించకపోతే , అల్లాహ్ తన తరఫు నుండి ప్రతి ఒక్కరినీ శిక్షించే అవకాశం ఉంది , తప్పు చేసిన వానిని మరియు దాని గురించి మౌనంగా ఉన్న వానిని కూడా .

http://sunnah.global/hadeeth/te/show/3470